క్లుప్తంగా

పశు ఆరోగ్యసంరక్షణ కార్డుల అందజేత



పాడి రైతుకు పశు ఆరోగ్య సంరక్షణ కార్డు అందజేస్తున్న వెటర్నరీ అధికారి రఫత్

గంట్యాడ: మండలంలోని పెదవేమలి గ్రామంలో పాడి రైతులకు వైఎస్సార్ పశు ఆరోగ్య సంరక్షణ కార్డులను వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ రఫత్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల పుట్టిన తేదీ, పశువుల చూడి కట్టిన తేదీ, టీకాలు తదితర అన్ని వివరాలు ఆరోగ్య సంరక్షణ కార్డులో ఉంటాయన్నారు. రైతుకు ఎన్ని పశువులు ఉంటే అన్ని వివరాలు ఈ కార్డులో నమోదు చేస్తామన్నారు. గోపాల మిత్ర సాధు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ జ్ఞానదీపిక

మెంటాడ(గజపతినగరం రూరల్): అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. శాఖల వారీగా అధికారులు ప్రగతి నివేదికలు సభకు చదివి వినిపించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని చెప్పారు. ఎంపీడీఓ కిశోర్‌కుమార్, వైస్ ఎంపీపీ కర్రి దేవి, తహసీల్దార్ అరుణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

హౌసింగ్ ఏఈఈగా గంగాధర్

బొండపల్లి: మండల గృహ నిర్మాణ శాఖ ఏఈఈగా గంగాధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పని చేసిన బి.వి.రమణమూర్తిరాజుకు డీఈఈగా పదోన్నతి రావడంతో చీపురుపల్లి సబ్ డివిజన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గుర్ల మండలం నుంచి గంగాధర్ ఇక్కడికి బదిలీపై వచ్చారు.

గౌరమ్మ నిమజ్జనోత్సవం



గౌరమ్మకు పూజలు చేస్తున్న గ్రామపెద్దలు,భక్తులు

వేపాడ: బానాది గ్రామంలో గౌరమ్మ నిమజ్జనోత్సవాన్ని గ్రామపెద్దల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేసి, అనంతరం గౌరమ్మను ఊరేగించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

పాఠశాలలో తనిఖీలు

గజపతినగరం: మండలంలోని ఎం.వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ సాయిచక్రధర్ బుధవారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులతో పాటు ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు.

ఎన్ఎంయూ గేట్ ధర్నా

శృంగవరపుకోట: ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనియన్(ఎన్ఎంయూ) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్టీసీ డిపోలో కార్మికులు భోజన విరామసమయంలో గేటు ధర్నా నిర్వహించారు. ఎన్ఎంయూ సెక్రటరీ ఏ.రాజయ్య, ప్రెసిడెంట్ జి.వి.రమణ, ట్రెజరర్ వి.వి.రమణ, గ్యారేజ్ సెక్రటరీ ఏ.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్ల ధర్నా

శృంగవరపుకోట: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ వర్కర్లు బుధవారం ధర్నా చేశారు. తమ డిమాండ్ల పై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. యూనియన్ నేతలు డి.జయలక్ష్మి, బి.సుశీల, టి.శారద, సీఐటీయూ నేతలు మద్దిల రమణ, సీహెచ్.ముత్యాలు, వై.భాస్కర్, పి.భాస్కర్ పాల్గొన్నారు.

గజపతినగరం: మండల కేంద్రంలో అంగన్‌వాడీ వర్కర్లు రెండో రోజు బుధవారం ధర్నా కొనసాగించారు. తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు లక్ష్మి, పురం అప్పారావు, జి.శ్రీనివాస్ సంఘీబావం తెలిపారు.

హెచ్ఎంలతో సమీక్ష

వేపాడ: స్థానిక విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓలు జగదీష్, బాలభాస్కరరావు ప్రధానోపాధ్యాయులతో పలు అంశాలపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, సిలబస్, వర్కు బుక్స్, నోట్ పుస్తకాలు దిద్దడం, ఉపాధ్యాయుల డైరీ, లెసెన్‌ప్లాన్, జగనన్న గోరుముద్ద పథకం, సమ్మెటివ్-1, పరీక్షలు, పాఠశాలల్లో నాడు-నేడు పనులు తదితర అంశాలపై సమీక్షించారు.

ప్రతి ధాన్యం గింజనూ.. ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



కొత్తవలస: బలిఘట్టాం ఆర్బీకేలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస: తుఫాన్ కారణంగా పంట తడిసిపోవడంతో చాలా వరకు ధాన్యం రంగుమారాయని, రైతులు అధైర్యపడవద్దని, ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని బలిఘట్టాం గ్రామ రైతుభరోసా కేంద్రం(ఆర్బీకే) వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతుల ను ప్రభుత్వం తరపున ఆదుకుంటామన్నారు. తడిసిపోయిన ధాన్యానికి సైతం గిట్టుబాటు ధర చెల్లించి ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎల్.విజయ మాట్లాడుతూ తుఫాన్ కారణంగా ఎస్.కోట నియోజకవర్గంలో కోత కొయ్యిన వరి పంట 526.40 ఎకరాల్లో, కుప్పలు పెట్టిన వ్వటికీ 6,150 ఎకరాల్లో పంట నష్టపోయినట్లు గుర్తించామన్నారు. పరిహారం అంద జేస్తామని తెలిపారు. ఎంపీపీ నీలంశెట్టి గోపెమ్మ, ఎల్.కోట జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, పీఏసీ ఎస్ చైర్మన్ గొరపల్లి శివ, రామునాయుడు, లక్కిడాం పీఏసీ ఎస్ అధ్యక్షుడు లచ్చిరెడ్డి కృష్ణ, సర్పంచ్ పి. పద్మావతి పాల్గొన్నారు.



గంట్యాడ: రామవరంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి

రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

గంట్యాడ: రైతు సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు. రామవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, జిల్లా వైఎ స్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రంధి ... సీఎస్‌డీటీ కె.ఇందిర,వ్యవసాయ అధికారులు మాధురీశరణ్య, స్వాతికుమారి పాల్గొన్నారు.



గుర్ల : కెల్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సూర్యనారాయణ రాజు



గుర్ల: జమ్ములో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ అప్పలనాయుడు, నాయకులు సన్యాసినాయుడు

దళారులను నమ్మి మోసపోవద్దు

గుర్ల: రైతులు ధాన్యం విక్రయాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని కెల్ల పీఏసీఎస్ చైర్మన్ కె.వి. సూర్యనారాయణరాజు, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు రైతులకు సూచించారు. మండలంలోని కెల్ల, గుజ్జంగివలస, జమ్ము రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం వారు ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, బెల్లాన బంగారునాయుడు గూడెం, జమ్ముపేట పీఏసీఎస్‌ల చైర్మన్‌లు రెడ్డి మురళీధరరావు, కురుమునెల్లి శ్రీనివాసరావు, నాయకులు రవిబాబు, జమ్ము స్వామినాయుడు పాల్గొన్నారు.

గ్రామస్వరాజ్యం సాకారం



మెరకముడిదాం: గరుగుబిల్లిలో వెల్‌నెస్ సెంటర్ భవనం ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

- ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

మెరకముడిదాం: మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోన్ రెడ్డి పాలనలో సాకారమైయిందని జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గరుగుబిల్లి గ్రామంలో సచివాలయం, హెల్త్ సెంటర్ నూతన భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చైర్మన్ మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ య్యాయన్నారు. స్థానిక సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు, ఎంపీటీసీ సీహెచ్.కొండలరావు,ఎంపీడీఓ ఎం.రత్నం, తహసీల్దార్ విజ యభాస్కరరావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, బూర్లె నరేష్ కుమార్, శనపతి లోకేష్,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాలు ఆధునిక దేవాలయాలు : ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



లక్కవపుకోట: మార్లాపల్లిలో సచివాలయ భవనాన్ని ప్రాంభిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

లక్కవపుకోట: గ్రామ సచివాలయాలు ఆధునిక దేవాలయాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు.మార్లాపల్లిలో సుమారు రూ.75 లక్షలతో నిర్మించిన సచివాలయం, వెల్‌నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రం(ఆర్బీకే) భవనాలను బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లగా భావించి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రజలకు చ్రచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు, రైతులకు ఆర్బీకేల ద్వారా విత్తనాలు, ఎరువులు, వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ఊరిలోనే వైద్యసేవలు అందుతున్నాయన్నారు. ఎంపీపీ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, ఎంపీటీసీ గౌరమ్మ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కిశోర్, నాయకులు వీరబాబు, శ్రీనివాసరావు, కిష్టప్పదొర, అప్పారావు, జగ్గన్నదొర పాల్గొన్నారు.

పోలి పాడ్యమి పూజలు



గుర్ల శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



కొత్తవలసలోని మరిడమ్మ ఆలయంలో రావి చెట్టు వద్ద దీపారాధన చేస్తున్న మహిళలు



బొండపల్లి మండలం గెద్దపేటలోని శివాలయం వద్ద బారులు తీరిన భక్తులు



చీపురుపల్లి మండలం గచ్చలవలసలో బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతిర్లింగాల ప్రదర్శన



గజపతినగరంలో శివాలయంలో దీపారాధన చేస్తున్న భక్తులు

బొండపల్లి/కొత్తవలస/ గుర్ల/ గజపతినగరం: పోలి పాడ్యమి సందర్భంగా బొండపల్లి,కొత్తవలస, గుర్ల, గజపతినగరం మండలాల్లోని శివాలయాలు బుధవారం భక్తులతో కిట కిటలాడాయి. భక్తులు వేకువ జామునే ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కోనేరులు, చెరువుల వద్ద, ఆలయాల్లో ధ్వజస్తంభాలు, రావిచెట్ల వద్ద మహిళలు దీపారాధన చేశారు.

జ్యోతిర్లింగాలకు పూజలు

చీపురుపల్లిరూరల్: పోలిపాడ్యమి సందర్భంగా చీపురుపల్లి పట్టణానికి చెందిన ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో మండలంలోని గచ్చలవలసలో ద్వాదశ జ్యోతిర్లింగాలు, చైతన్య దేవి అమ్మవారి విగ్రహాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన భక్తులు జ్యోతిర్లింగాలను దర్శించుకున్నారు. బ్రహ్మకుమారీస్ సేవాకేంద్రం ఇన్‌చార్జి బీకే శాంతి పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీప్యాడ్ యంత్రాలపై ప్రచారం



ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీఓ శాంతి

చీపురుపల్లి: ఈవీఎం, వీవీప్యాడ్ యంత్రాలపై నియోజకవర్గంలోని ఓటర్లలో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా ప్రత్యేక వాహనం ద్వారా ప్రచా రం చేపడుతున్నామని ఆర్డీఓ బి.శాంతి తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం, వీవీప్యాడ్ యంత్రా లపై అవగాహన కల్పించే మొబైల్ వాహనానికి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధానాన్ని పూర్తి స్థాయిలో ఓటర్లు తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మొబైల్ వాహనం ద్వారా ప్రతీ గ్రామానికి సిబ్బంది వెళ్లి అవగాహన కల్పిస్తారని పేర్కొన్నా రు. ఓటరు ఈవీఎంలో ఏ గుర్తుకు ఓటు వేశారో ఆ గుర్తు వీవీప్యాడ్‌లో ఏడు సెకెండ్ల పాటు ప్రదర్శనకు ఉంటుందన్నారు. అత్యంత పారద ర్శకం గా పోలింగ్ నిర్వహణకు చర్యలు చేపడు తున్నట్లు చెప్పారు. తహసీల్దార్ ఎం .సురేష్, డిప్యూటీ తహసీల్దార్‌లు సంతోష్, సురేష్, ఆర్ఐ రామ్‌కుమార్, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యం

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కడుబండి



శృంగవరపుకోట: భర్తాపురంలో మహిళకు పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు

శృంగవరపుకోట: రాష్ట్రంలో అన్నివర్గాల్లోని పేదప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సాయంత్రం మండలంలోని భర్తాపురం ఎస్టీ కాలనీలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి చేకూరిన లబ్ధిని వివరించి, వారి యోగక్షేమాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకట రమణ, స్టేట్ డైరెక్టర్ వాకా డ రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, జేసీఎస్ ఇన్‌చార్జి వాకాడ సతీష్, షేక్ రెహ్మాన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,నాయకులు కె.వెంకటరావు, మంచిన శివకోటి, దేగల అచ్యుతరావు, మైసాల అప్పన్నదొర, జుత్తాడ రమణ, దాలినాయుడు, సన్యాసప్పడు, కేత వీరన్న, బి.ఎర్నమ్మ, మజ్జి శేఖర్, అప్పలసత్యం, కె.జయశంకర్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



గుర్ల: పెద్దబంటుపల్లిలో పథకాలను వివరిస్తున్న నాయకులు

అర్హులందరికీ పథకాలు

గుర్ల: పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు , వైఎస్సార్‌సీపీ నాయకులు సూర్యనారాయణరాజు, పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. పెద్దబంటుపల్లిలో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈఓపీఆర్డీ గాయత్రి, జేసీఎస్ కన్వీనర్ బెల్లాన బంగారునాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, ఎంపీటీసీ కంకణాల గౌరిశ్వరి, నాయకులు కంకణాల రమణ తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం-ఆంధ్రా'ను విజయవంతం చేయాలి

చీపురుపల్లి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం -ఆంధ్రా' క్రీడా పోటీలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని ఇన్‌చార్జి ఎంపీడీఓ జి.గిరిబాల చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో 'ఆడుదాం- ఆంధ్రా' క్రీడా పోటీల నిర్వహణపై బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు మండలంలో ఇప్పటికే 2,500 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈనెల 15 నుంచి సచివాలయాల స్థాయిలో పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఆ తర్వాత మండల, నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహించాల్సి ఉందన్నారు. అనంతరం పోటీల నిర్వహణ కోసం ప్రభుత్వం సరఫరా చేసిన క్రీడా పరికరాలను పంచాయతీ కార్యద ర్శులకు అందజేశారు. తహసీల్దార్ ఎం.సురేష్, ఈఓపీఆర్డీ అన్నపూర్ణాదేవి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, వ్యాయా మ ఉపాధ్యాయులు పి.సి.స్వరూప్, కె.మురళీధర్, బి.సతీష్ పాల్గొన్నారు.



చీపురుపల్లి: పంచాయతీ కార్యదర్శులకు క్రీడా పరికరాలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ గిరిబాల,నాయకులు

క్రీడా పరికరాల పంపిణీ

వేపాడ: 'ఆడుదాం-ఆంధ్రా' టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన క్రీడా పరికరాలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండ లంలోని సచివాలయాల సిబ్బందికి ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారంతా క్రీడా పోటీల్లో పాల్గొనాలని కోరారు. ఎంపీడీఓ కూర్మనాథ్ పట్నాయక్, మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, ఈఓపీఆర్డీ ఉమ, ఎంపీటీసీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వేపాడ: సచివాలయ సిబ్బందికి క్రీడా పరికరాలు అందజేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు తదితరులు

హామీలు అమలు చేశాం.. ఆశీర్వదించండి




వేపాడ: పాటూరులో పథకాల బోర్డు ఆవిష్కరణలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, తదితరులు



కొత్తవలస: రామలింగాపురంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు, తదితరులు



గంట్యాడ: సిరిపురంలో మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి



మెంటాడ(గజపతినగరం రూరల్): లోగిశలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ గార తవుడు, తదితరులు



జామి: ఆర్.బి.పురంలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సరయు, నాయకులు రవికుమార్, తదితరులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): అర్తమూరులో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు

ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయడంతో పాటు సంక్షేమం,అభివృద్ధికి సమప్రాధాన్యం ఇచ్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, పలువురు ఎంపీపీలు,జెడ్పీటీసీలు, నాయకులు కోరారు. ఎస్.కోట, గజపతినగరం, చీపురుపల్లి నియోజకవర్గాల్లోని పలుగ్రామాల్లో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. సచివాలయాల వద్ద పథకాల బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం గ్రామాల్లోని ప్రైవేటు స్థలాల్లో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు.

– సాక్షి నెట్‌వర్క్



చీపురుపల్లిరూరల్: పేరిపిలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు



బొండపల్లి: కొత్తపాలెంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగుర వేస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు, చిన్నంనాయుడు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీపురుపల్లి: మండలంలోని పి.కె.పాలవలస, గత్సలవలస విద్యుత్ ఉపకేంద్రాల పరిధి గ్రామాలకు గు రువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరా యం కలగనుందని ఏపీఈపీడీసీఎల్ ఏఈ ప్ర భా కర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. పుర్రేయవలస గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వి ద్యుత్ ఉపకేంద్రానికి 33 కేవీ విద్యుత్ లైన్ పనులు చేపడుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

హుండీల ఆదాయం లెక్కింపు నేడు

చీపురుపల్లి: పట్టణంలోని కనకమహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానంలో హుండీల ఆదాయం లెక్కింపు కార్యక్రమం గురువారం నిర్వహించనున్న ట్లు దేవస్థానం ఈఓ జి.శ్రీనివాస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు అమ్మవారి దేవస్థానం కమిటీ సమ క్షంలో హుండీల లెక్కింపు ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

ప్రెస్ క్లబ్ భవనం ప్రారంభం

మెరకముడిదాం: స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన ప్రెస్‌క్లబ్ భవనాన్ని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వాస్తవాలను చూపాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. విలేకరులు ప్రజలకు, అధికారులకు,ప్రజాప్రతినిధులకువారధులుగా ఉండాలని అన్నారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రమణరాజు, నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, బూర్లె నరేష్‌కుమార్, ఎంపీడీఓ ఎం.రత్నం, తహసీల్దార్ విజయభాస్కర్, ఏఓ శ్రావణి తేజ, ఏపీఓ పెద్ద అప్పలనాయుడు పాల్గొన్నారు.

విలేకరుల మండల సమాఖ్య ఏకగ్రీవం

విలేకరుల మండల సమాఖ్య ఎన్నిక ఏకగ్రీవమైంది. సమాఖ్యకు అధ్యక్షుడిగా ఎస్.వి.సత్యనారాయణరాజు, ఉపాధ్యక్షుడిగా మండల ఆదినారాయణ, ప్రధానకార్యదర్శిగా పల్లి ఉమామహేశ్వరరావు, ఉపకార్యదర్శిగా బూటు శ్రీనివాసరావు కోశాధికారిగా విసనగిరి శంకరరావు, ఉప కోశాధికారిగా తాడేలశంకరరావు, కార్యవర్గసభ్యులుగా ఆర్.తవిటియ్య, వి.ఆదినారాయణ, పి.ఆదినారాయణ తదితరులు ఎన్నికయ్యారు.



ప్రెస్‌క్లబ్ భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

ప్రిన్సిపాల్‌పై ఫిర్యాదు

శృంగవరపుకోట: న్యాక్ బృందం సందర్శన సాకుతో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలోని చెట్లను ప్రిన్సిపాల్ కేశవరావు అక్రమంగా తొలగిస్తున్నారని సీఐటీయూ మండల కార్యదర్శి మద్దిలరమణ, సభ్యులు ఎస్.సంతోష్, సన్యాసిదేముడు తహసీల్దార్ డి.శ్రీనివాసరావుకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో ఏళ్ల తరబడి ఉన్న చెట్లను ఎటువంటి అనుమతులు లేకుండా నరికి వేయించారని, ప్రిన్సిపాల్ వైఖరిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.